పై చెప్పబడిన ఛార్జిషీటుతో పంపిన ఉత్తరములు తిరిగివచ్చినవి కనుకనూ, విధినిర్వహణలో అప్రమత్తుడైన ప్రభుత్వోద్యోగి తాను ఎక్కడ వున్నదీ సరిగా తెలియజేయనందుననూ. ఇప్పుడు క్రమశిక్షణాధికారి యైన నేను 1965 కేంద్ర సివిల్ సర్వీసు/వర్గీకరణ, నియంత్రణ, మరియు అప్పీలు/నియమావళి ప్రకారం, విధినిర్వహణలో అప్రమత్తుడైన ప్రభుత్వోద్యోగి శ్రీ పి. ఈశ్వరయ్య, తాను ఎక్కడ వున్నదీ తెలియజేయనందున విచారణ జరిపించుట సహేతుకముగా సాధ్యము కాదని సంతృప్తి చెందినమీదట శ్రీ పి. ఈశ్వరయ్యనూ, పత్రికాప్రకటన చేసిన 30 రోజులలోగా విధులకు హాజరు కానిచో సర్వీసునుండి ఎందుకు తొలగించ కూడదో సంజాయిషీ తెలుపుకోవలసినదిగా 18—9—1981 న తేదీ నెం. డి. న. వి. పి. 590/50/81 ద్వారా పత్రికా ప్రకటనలు ప్రచురించడమైనది. ఈ ప్రకటనలకు సహజాభావముగా శ్రీ పి. ఈశ్వరయ్య విధులకు హాజరు కాకపోగా ఆయన వద్దనుండి ఏలాంటి విజ్ఞపన అందలేదు.

1965 కేంద్ర సివిల్ సర్వీసు/వర్గీకరణ, నియంత్రణ, మరియు అప్పీలు/నియమావళిలోని 19/11/నియమమును క్రింద నాకు సంక్రమించిన అధికారము లను పురస్కరించుకొని ఈ క్రింద సంతకము చేసిన నేను సబబు శ్రీ పి. ఈశ్వరయ్యను 6—3—1980 తేదీ నుండి సర్వీసు నుండి తొలగించుచూ ఇందు మూలముగా ఉత్తర్వు చేయుచున్నాను.

డి. వి. రామచంద్రన్,

కేంద్రప్రభుత్వ ప్రాంతీయ కార్మికశాఖ కమీషనరు మరియు క్రమశిక్షణాధికారి, హైదరాబాదు.

davp 590(102)/81

లారీ నదిలోపడి ఒక మహిళ మృతి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 19 :

ఇక్కడికి 8 కిలోమీటర్ల దూరంలో హుజూర్‌నగర్ రోడ్డు మధ్యనున్న మూసి నది వంతెనపైనుండి 25 మందిప్రయాణికులతో వస్తున్న లారీ అదుపు తప్పి నదిలోకి పడిపోవడంలో ఒక మహిళ అక్కడికక్కడే మరణించిందని, సుమారు 15 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడినట్లు సబ్—ఇన్‌స్పెక్టరు శ్రీ సర్దార్ రావు తెలిపారు. విజయవాడ నుండి బస్సు శంకరిలో నేరేడుచర్ల గ్రామం వద్ద కొంతమంది ప్రయాణికులు ఎక్కినట్లు ఆయన తెలిపారు. మూసినదిపై ఘనా రోడ్డు వంతెనపైనుండి లారీవస్తుండగా ఎదురుగా వచ్చే వాహనాలకు దారిస్తుండగా డ్రైవరు లారీని ప్రక్కకు తీసుకోగా, బ్రిడ్జిపైనున్న గార్డ్‌స్టోన్స్ దాటగా యున్నందువల్ల లారీ నదిలో పడిపోయి రెండుపాళ్లు పల్టీలుకొట్టినట్లు తెలిసింది.

ఆర్. టి. సి. బస్సులు నడ్డివల్ల ఎక్కువమంది ప్రయాణికులు లారీలో ప్రయాణించినట్లు తెలిసింది.

లారీ డ్రైవరును పోలీసులు అదుపులోకి చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాష్ట్ర అసిస్టెంటు ఇంజనీర్ల సంఘ కార్యవర్గం

హైదరాబాదు ఫిబ్రవరి 19

రాష్ట్ర అసిస్టెంటు ఇంజనీర్ల సంఘం కర్నూలులో సమావేశం ఈనెల 14వ తేదీన జరిగింది. ఈ క్రింద వారు కార్యవర్గానికి ఎన్నికయ్యారు. అధ్యక్షులు శ్రీ బి. కనకమూర్తి వ్యవహార్యదర్శి (శ్రీ పి. గోపాలకృష్ణారెడ్డి ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు, కోశాధికారి శ్రీ కె. రామచంద్రమూర్తి, ఉపాధ్యక్షులు సర్వశ్రీ ఎ. వి. ఎస్. సత్యనారాయణ జి. వి. ఎస్. సత్యనారాయణరాజు టి. ఎస్. పాలనాథ్ కార్యదర్శులు సర్వశ్రీ ఎ. పి. ఎస్. ప్రకాశరావు జి. ఎం. వి. ప్రసాద్ ఎ. వెంకటరమణ ఆర్. మొహిస్ రావు.

రుణం

రు. 20,000 ల వరకు, వ్యాపారాభివృద్ధికి అవసరమైన షరతులపై, భవనములు, వ్యాపారము, షాపులు, భూములు, థియేటర్లు, లిమిటెడ్ కంపెనీలు, పరిశ్రమలు మొదలైనవాని హామీలపై లభించును. వాకియండి లేదా సంప్రదించండి.

ఫోన్ : 381131 & 3501611

Swastik Finance Corporation

292/302, V. P Road Shanti Nivas, 2nd Floor, Prarthana Samaj, BOMBAY - 44.

తేది 7 ఫిబ్రవరి 1982న జరిగిన

గుజరాత్ సేవింగ్స్ జనవరి 82వ డ్రా ఫలితములు

వెంకటేశ్వర 63వ డ్రా: నెం. 21652 రూ. 5,000. నెం. 04275 రూ. 3,500. నెం. 09683 రూ. 2500. 17425, 06680, 20455 16658, 24226, 06006 ఒక్కొక్కటి రూ. 500. అదనపు బహుమతులు 300 ఒక్కొక్కటి రూ. 10. చివరి రెండు సంఖ్యలు 77 సరియు చివరి మూడు సంఖ్యలు 277, 602 *జాతాజీ గ్రూప్ 57వ డ్ర: నెం. 3204 రూ. 1,000. నెం. 16768 రూ. 500. నెం. 21997 రూ. 500. నెం. 13229 రూ 500. అదనపు లక్కీ బహుమతి నెం 18775 రూ. 5,000. నెం 14358, రూ. 3,500. నెం00724 రూ. 2,500 నెం. 28650 రూ 500. నెం. 24927 రూ. 500. నెం. 06158 రూ. 500. నెం. 19072 రూ 500. నెం. 15291 రూ. 500, నెం. 11356 రూ. 500. నెం. 29835 రూ. 500. 300 అదనపు బహుమతులు ఒక్కొక్కటి రూ 10 [చివరి రెండు సంఖ్యలు] నెం. 55 *తిరుమల 55వ డ్రా: నెం. 26370 రూ. 1,000. నెం. 00517 రూ. 1,000, బోనస్ బహుమతులు 1500 ఒక్కొక్కటి రూ. 10 [చివరి రెండు సంఖ్యలు] నెం. 83, 45, 63, 94, 02 *తిరుపతి 50వ డ్ర నెం: 12185 రూ. 1000 *పద్మావతి 42వ డ్రా నెం. 53942 రూ. 1000 అదనపు బహుమతులు 2400 ఒక్కొక్కటి రూ 10 [చివరి రెండు సంఖ్యలు] నెం. 87, 38, 06, 71 * శ్రీదేవి 38వ డ్ర: నెం. 13584 రూ. 1,000. అదనపు బహుమతులు 20 ఒక్కొక్కటి రూ. 75 (చివరి మూడు సంఖ్యలు) నెం. 952 అదనపు బహుమతులు 1000 ఒక్కొక్కటి రూ. 10 (చివరి రెండు సంఖ్యలు) నెం. 41, 02, 24, 72, 13 *భూదేవి 33వ డ్ర: నెం. 23938 రూ. 1,000. అదనపు బహుమతులు 30 ఒక్కొక్కటి రు. 75. (చివరి మూడు సంఖ్యలు నెం. 256. అదనపు బహుమతులు 1200 ఒక్కొక్కటి రూ. 10 (చివరి రెండు సంఖ్యలు) నెం. 54, 90, 23, 72 *మహాదేవి 22వ డ్ర: నెం. 4875, రూ. 1,000. అదనపు బహుమతి నెం. 02400 రూ. 10,000 * పరాశక్తి 80వ డ్ర: నెం. 17023 రూ. 1,000. నెంబర్లు 22352, 00851, 20468 ఒక్కొక్కటి రూ. 500 * విజయ్ 87వ డ్ర: నెం. 15437, రూ. 1,000 నెంబర్లు 17226, 24681, 13116 ఒక్కొక్కటి రూ. 500. అదనపు లక్కీ నెం. 06023 రూ. 10,000.

పై విజేతలకు మా అభినందనలు.

గుజరాత్ సేవింగ్స్

హెచ్.ఓ. 518, కల్బాదేవి రోడ్, బొంబాయి-400002.

ఫోన్ 310605—310533.

ఉత్తర ప్రత్యుత్తరములు మా ప్రధాన కార్యాలయముతో.

కనబడుటలేదు

మునగాల రాఘవేంద్రగుప్త (ఎం ఆర్. గుప్త)

తేదీ 14.2.82న ఆలగి ఇంటివద్దనుండి వెళ్లిపోయినాడు. వయస్సు 15 సం.లు 9వ తరగతి చదువుచున్నాడు. గుర్తుడినవి ముఖము. చామనచాయ, కొంచెంమూతిత్తు. రంగు నీవు ఎక్కడఉన్నా వెంటనిరావలెను. నీవద్ద డబ్బు లేకపోయినచో అడ్రసు తెలుపవలెను. నేను వచ్చి నిన్నుతీసుకు వస్తాను. అమ్మ, నేను చాలా బాధపడుచున్నాము. పిపాయి నీమీద బెంగపెట్టుకొన్నది. ఇట్లు

ఎం. వి. సాంబశివరావు,

స్టేటబ్యాంకఆఫ్ హైదరాబాద్, ఎక్కి ఇల్లు, గాంధినగర్, విజయవాడ: 520003.



అనుమతి పొందిన స్టాకిస్టులు:

- మా. నవనీత్ ప్లాస్టిక్స్, 4—3—349, బ్యాంక్ స్ట్రీట్, హైదరాబాదు — 500001 (ఎ. పి.) ఫోన్ : ఆఫీస్ 46220 నివాసం 52420.
- మా. గోదావరి అగ్రో కార్పొరేషన్, ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ ఎదుట, ట్రంకు రోడ్, కోవ్వూరు. పశ్చిమ గోదావరి జిల్లా.

సులభముగా లభించు చోటు:

- మెసర్స్. కిసాన్ మైనర్ స్టోర్స్, ఎం. జి. రోడ్ ఆదిలాబాద్. (ఎ.పి.) ఫోన్ : ఆఫీసు 510
- మెసర్స్. పీపుల్స్ ఇంజనీరింగ్ వర్క్స్, బ్యాంక్ స్ట్రీట్ మెట్‌పల్లి. (ఎ.పి.) ఫోన్ : ఆఫీసు మరియు నివాసం: 181
- మెసర్స్. రాగి లింగం మూర్తి, నెహ్రూ గంజ్ కరీం నగర్. (ఎ. పి.) ఫోన్ : ఆఫీసు : 2375 నివాసం: 2456.
- మెసర్స్. డేర్పా ఎంటర్‌ప్రైజెస్ దేవి రోడ్ నిజామాబాద్ (ఎ.పి.) ఫోన్ : ఆఫీసు : 674
- మెసర్స్. జ్యోతి ఇండస్ట్రియల్ కార్పొరేషన్, మ్యూజియం రోడ్ విజయవాడ—520002. ఆంధ్రప్రదేశ్. ఫోన్ : ఆఫీసు 62288 నివాసం 76289
- మెసర్స్. లక్ష్మీనరసింహస్వామి ఇంజనీరింగ్ కంపెనీ, 1—6—160/10 పాత బస్టాండు. మహబూబ్‌నగర్—509001 ఫోన్ : ఆఫీసు 703 నివాసం 794.

అఫ్గాన్

9వ ఏషియన్ గేమ్స్ 1982కి పూర్తిగా సైకిళ్లను సప్లైచేసే వారిగా నియమింపబడ్డారు.



అఫ్గాన్ 1¼ కోటి సైకిళ్లకు పైగా ఉత్పత్తి చేసిన ఏకైక నిర్మాణం

Jaisons/AC-782

ఆంధ్రపత్రిక

శ్రీ వేలంకి శంభుప్రసాది
సంపాదకుడు: 1938 – 1972

గంటల పంచాంగం

శ్రీ దుర్ముఖి నామ సం. మాఘ బహుళ ద్వాదశి
1982 వ సం. ఫిబ్రవరి 20 శనివారం బహుళ ద్వాదశి రా. 12–35, పూర్వాషాఢ వ. 1–40, వర్జ్యం రా. 10–21 ల 12–05 కు.
1982 వ సం. ఫిబ్రవరి 21 ఆదివారం బహుళ త్రయోదశి రా. 1–55, ఉత్తరాషాఢ వ. 3–44, వర్జ్యం సా. 7–59 ల 9–41 కు.

ఒరులేయవి యొనరించిన నరవరి యప్రియము తన మనంబునకగిగు దా నొరులకు నవి సేయకువిని పరాయణము సిరిమ నర్మపథముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ దుర్ముఖి నామ సం॥ మాఘ బహుళ ద్వాదశి శనివారం

రాష్ట్రపతి ప్రసంగం

రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవ రెడ్డి గురువారం నాడు పార్లమెంటు ఉభయ సభల సమిష్టి సమావేశంలో ప్రసంగిస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థితిగతులను వివరించారు. దేశ భద్రతను పరిరక్షించుకొనేందుకు విదేశాలనుంచి ఎదుర్కొనవలసివచ్చే ముప్పును ప్రతిఘటించేందుకు త్యాగాలు చెయ్యడానికి సన్నద్ధం కావలసిందని దేశ ప్రజలకు ఉద్బోధించారు. అంతర్జాతీయపరిస్థితి దిగజారిపోతున్నదనీ, ప్రజలజీవన ప్రమాణాలకు వినియోగించుకోదగినవనరులను ఆయుధ సేకరణ పోటీకి మళ్లించడం జరుగుతున్నదని, దీనివల్ల పేదదేశాలపై మరింత భారం పడుతున్నదని శ్రీ సంజీవరెడ్డి చేసిన వ్యాఖ్య అక్షరాలా సత్యం. ఈ పరిస్థితికి బాధ్యత చాలావరకు అగ్రరాజ్యాలదేనని భావించకతప్పదు బడుగుదేశాల ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలకు సహాయపడటానికి గీటిగీచి జేరాలు ఆడే అగ్రరాజ్యాలు, తమ ఆధిక్యతను నిలుపుకొనేందుకు పనికివస్తాయని భావించే దేశాలకు వండలాడి కోట్లు విలువజేసే ఆయుధాలని అందజేయడానికే వెనుకాడటంలేదు. తాము నేరుగా తలపడితే పొందేనష్టం ఏమిటో అగ్రరాజ్యాలకు తెలుసుకాబట్టే, ఉపగ్రహాల మాదిరిగా తమను ఆశ్రయించుకుని తిరిగే దేశాలను ఒకదాని పైకి రొకదానిని ఉసిగొల్పుతూ తమ కక్షలు తీర్చుకొనడానికి, తమ ప్రయోజనాలను నెరవేర్చుకొనడానికి, అవి ప్రయత్నిస్తున్నాయి. భారతదేశం అణ్వస్త్రాలని నిర్లక్ష్యంచేసే పాకిస్తానికి, అత్యంతఆధునికమైన ఆయుధాలు సరఫరా చేసున్న పశ్చిమాసియాలో శాంతిభంగం కలిగిస్తున్న ఇజ్రాయిల్ దుడుకు చర్యలను సహించడమేగాక, పరోక్షంగా వాటికి మద్దతు ఇస్తున్న అమెరికా లక్ష్యం ఇదే. ఆఫ్‌గనిస్తాన్‌లో సైనికంగా జోక్యం చేసుకొన్నా, పోలాండ్‌లో సైనికంగా జోక్యం చేసుకోకపోయినా, తైవాన్‌ను ఉండిపక్కన పెట్టి పరిస్థితిని కొనసాగిస్తూ చూస్తున్నా, సోవియట్ యూనియన్ కూడా ఈ లక్ష్యంతోనే వ్యవహరిస్తోందని భావించవచ్చు. అగ్రరాజ్యాలు పరస్పర ద్వేషంతో, అనుమానంతో మారణాయుధాలని తయారు చేసుకొంటూ మన జాతి మనుగడకే ముప్పు సృష్టిస్తున్నాయి. ఆ పరిస్థితిలో ఆత్మరక్షణకు ప్రతి దేశం సమాయత్తం కాక తప్పదు. రాష్ట్రపతి ఈ విషయాన్నే ప్రస్తావించి, దేశ ప్రజలకు తగిన హెచ్చరిక చేశారు. అయితే దేశ స్థితిగతులను గూర్చి శ్రీ సంజీవరెడ్డి తమ ప్రసంగంలో చేసిన ప్రస్తావన అశాంతవహంగా ఉంది. దేశ ఆర్థిక పరిస్థితి చాలా సంక్లిష్టకరంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. వ్యవసాయ, పారిశ్రామికోత్పత్తులు 1981–82 లో బాగా పెరిగాయనీ, ద్రవ్యోల్బణం పెరుగుదల రేటు తగ్గిందనీ, అధికోత్పాదన వ్యవస్థ పని తీరు మెరుగుపడడం వల్ల అభివృద్ధి కృషి పుంజుకునే అవకాశం ఏర్పడిందనీ, ఎగుమతులు పెరిగాయనీ శ్రీ సంజీవరెడ్డి అన్నారు. విదేశవాణిజ్యంలో చెల్లింపుల పరిస్థితి అననుకూలంగా ఉండడంవల్ల అంతర్జాతీయ ద్రవ్యనిధి నుంచి రుణం పొందటం నవ్యమేనని సమర్థించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎవరి అభిప్రాయాన్ని వారు స్వేచ్ఛగా వ్యక్తంచేసుకొనే అవకాశం ఉన్నా అభిప్రాయ భేదాలు తగాదాలకు దారితీసరాదనీ, రాజకీయపార్టీలు నిరర్థకమైన వివాదాలకి స్వస్తిచెప్పి, దేశశ్రేయస్సుకోసం పరస్పరం సహకరించి పనిచేయాలనీ ఉద్బోధించారు. దేశంలో ఈనాడు పొడమూపుతున్న కొన్ని అవాంఛనీయ ధోరణులని గమనిస్తే రాష్ట్రపతి హెచ్చరికలోని ఔన్నత్యం మరింత స్పష్టం అవుతుంది. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో సాధించిన అభివృద్ధి ఫలితాలు ప్రజల జీవన ప్రమాణాలలో ప్రతిబింబించాలి అవినీతి పెచ్చుమీరటంవల్ల, దురాశవల్ల ఇటీవల జరిగినటువంటి చట్టబద్ధమైన పాలనపట్ల నిర్లక్ష్యం, నేరప్రవృత్తి ప్రబలుతున్నాయని అనిపిస్తుంది ఉన్నత పదవులలో ఉన్నవారు ఈ అనర్థాలను నిరోధించటానికి చిత్తశుద్ధితో ప్రయత్నించకపోగా, వాటిని ప్రోత్సహిస్తున్నారన్న అనుమానానికి ఆస్కారం కలిగిస్తున్నారు. పొదుపును గూర్చి, పిరాడంబరతగూర్చి ఉపన్యాసాలు చెప్పేవారే గాని, అవరించి చూపేవారు కరవు అవుతున్నారు. మాటలకి, చేతలకి మధ్య ఈ వ్యత్యాసం ఉండటం వల్ల సే జన సామాన్యానికి వారు ఆదర్శ పాయులు కాలేక పోతున్నారు. రాజకీయ పార్టీలు కేవలం అధికారం చేజిక్కించుకోవాలనే తపనతోనే కాక అధికారం లభించనప్పుడు ప్రజా శ్రేయస్సుకు దానిని వినియోగించాలన్న లక్ష్యంతో వ్యవహరించటం లేదనిపిస్తుంది. ఇది లేనప్పుడు ఏదోవిధంగా ఒక ఎన్నికలలో సాధించిన అధికారాన్ని ఆ తరువాత ఎన్నికలలో నిలబెట్టుకొనడానికి ప్రయత్నించేందుకు మాత్రమే ఉపయోగించటం జరుగుతుంది, వివిధ పార్టీల అగ్రనాయకుల ధోరణిలో మార్పువస్తే తప్ప, ఈ పరిస్థితి మెరుగుపడ తోందని ఆశించటం కష్టం.

ఖలిస్తాన్ నేతకి అమెరికా 'వీసా' ఇవ్వడం బాధ్యమా?

తనను తాను ఖలిస్తాన్ జాతీయ కౌన్సిల్ అధ్యక్షుడుగా పిలుచుకుంటున్న డా. జగజిత్ సింగ్ చౌహాన్‌కు ఎట్టకేలకు అమెరికా ప్రవేశానికి వీసా లభించింది. పదేళ్లుగా మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు భారత దేశంలో అమెరికా రాయబారి బార్న్‌స్‌ను పిలిపించి గట్టి హెచ్చరిక చేసిన తర్వాత అమెరికా విదేశాంగ శాఖ యీ "ఖలిస్తాన్ అధినేత"కు వీసా ఇవ్వడం మానుకుంటుందనే వాతావరణం రెండు, మూడు రోజులపాటు కన్పించింది. అయితే అమెరికా విదేశాంగ శాఖ నిపుణులు కంటె బలీయమయిన శక్తులు భారత దేశ అభ్యంతరాలను పరిగణన కూడా లేకుండా వీసా ఇవ్వించగలిగాయి. ఇప్పటికే ఆస్ట్రేలియా గొప్పు భారత్, అమెరికా సంబంధాలు మరింత దెబ్బతినేందుకే ఇది దోహదం చేస్తుందని శ్రీ పి. వి. నరసింహారావువంటి అత్యంత బాధ్యతగల వ్యక్తి చెప్పవలసి వచ్చిందంటే సమస్య తీవ్రత ఎంతగా కలుగుతూ అర్థమవుతుంది.

అసలు జగజిత్ చౌహాన్ ఎవరు? ఈయన ఒకనాటి అకాలీ మంత్రి వర్గంలో పనిచేసిన మంత్రి. పదవీచ్యుతుడయ్యాక దేశంనిండా ధనమా, మంచా—రెండో ఏదో ఒకటేదారు వుండే పనిలేకుండా ఎవరు చూస్తున్నా తిరుగుతూంటే లోకం పెద్దమనిషి ఇంద్రజాలం, మహేంద్ర జాలాది సకల విద్యలోళ్లు ఆరితేరిన పి. ఐ. పి. కు ఇతడు నమ్మదగిన కనబడ్డాడు. భారత దేశంపై కక్ష తీర్చుకోవడమే ఏకైక లక్ష్యంగా ఈ పాక్ పాలకుల కళలోను యీ పెట్టుబడి పెట్టారు. నాగా వేర్పాటు వాదులతోనే ఇతని కేంద్రకార్యాలయంకూడా ముందు లండన్‌లోనే ఏర్పాటు చేయబడింది. 1971 బంగ్లాదేశ్ విముక్తి సందర్భంగా పాకిస్తాన్‌కు సంపబడిన యీ విద్రోహి లాహోర్ రేడియో, టి. వి. కేంద్రాలనుండి "స్వతంత్ర సిక్కు రాజ్యమయిన 'ఖలిస్తాన్' కోసం తిరగబాటు చేయమని కాకిగోల పెట్టాడు. కాని సిక్కు సంఘ దేశభక్తులు త్యాగధనులయిన పంజాబీలు—ముఖ్యంగా సిక్కులు, ఏ యుద్ధమానినీ ఆదేశాలను యీ చిలుకపల్లిన్నున్నారీ సులభంగా పసికట్టగలిగారు. ఇతని కంటతోటే అరణ్య రోదనమయింది!

జియా గద్దె దొక్కాక యీ ఖలిస్తాన్ ఉద్యమానికి కొత్త వూపిరి పోసే ప్రయత్నం పునః ప్రారంభమయింది. గంగాసింగ్ ధిల్లాన్ అనే వ్యక్తి అమెరికాలో చాలాకాలంగా స్థిరపడి ఆ దేశ పౌరసత్వం పుచ్చుకున్న నడ ఎత్రలు సిరి అబ్బిన పెద్ద మనిషి. ఈయన జనరల్ జియా అంతరంగిక మిత్రుడుగా పేర్కొనబడుతున్నాడు. తన పలుకుబడితో పాకిస్తాన్‌లోగల శక్తుల గురుద్వారాలన్నింటిని గురుద్వారా ప్రబంధక్ కమిటీ అధ్యక్షుడి లోకి తేగలనని, ఇందుకోసం చేయవలసిందల్లా పంజాబ్‌లో ఖలిస్తాన్ వాదం గ్రూపు గ్రూపునకి ఎంతంత డబ్బు అందజేస్తామనే విషయం ఇతనొడబెప్పాడు. సిక్కులు కూడా మైనారిటీలే ప్రత్యేక జాతి అనే సూత్రాన్ని బహుశ ప్రచారంలో పెట్టాలని కోరాడు. దాసనలో అస్తిత్వమే లేని ఖలిస్తాన్‌కు ఆసోసియేట్ సభ్యత్వం కోరేదాకా వెళ్లాడు. 1940 లాహోర్ ముస్లింలీగ్ సమావేశంలో పాకిస్తాన్ తీర్మానానికి కాపలనిన బ్లాంకెట్ వంతా కైస్రాయి సలహా సమితి సభ్యుడయిన సర్ జఫ్రుల్లా ఖాన్ ద్వారా అందజేసినట్లే, సిక్కులను కూడా ప్రత్యేక రాజ్యంకోసం పోరాడేందుకు, భారత దేశాన్ని విలయ నష్టి ఎముక్కలుగా చేసేందుకు బ్రిటిష్ సామ్రాజ్యవాదులు ఎన్నిన కుట్రలేవో. అయితే చైతన్య వంతులయిన సిక్కు ప్రజలు యీ కుట్రలు పుట్టగానే వంచి కొట్టేస్తారు. అయితే దాదాపు నాలుగు వేలాదుల కిందట భూస్థాపిత మైనవనుకుంటే యీ 'మతి 'కిప్పుడు 'ఖలిస్తాన్'రూపంలో ప్రాణ ప్రతిష్ఠ చేయబడుచూస్తూ అనే శక్తులు, ఖలిస్తాన్ అనేదం ఖాల్సాయుంతి వచ్చింది. 'ఖాల్సా' అన్నా 'పాక్' వరలే 'పవిత్ర' అని అర్థం. అపవిత్ర నామాన్ని వీరు తమ అపవిత్ర లక్ష్యాల సాధనకోసం ఆహ్వాన చేస్తున్నారు.

ఈ ఉద్యమానికి పంజాబులో పునాదులేమీ లేకపోయినా దీని పోషకులకు గల పంపిడి, స్థాయి బట్టి చాల పెద్ద ప్రచార దుమారమే రేగుతున్నది. ఖలిస్తాన్ రిపబ్లిక్ కరెన్సీగా 5 డాలర్ల నోట్లు మన పంచ రూపాయ నోటు, కంటెమాన్యాయిసకగిలంగా, అత్యంత వాణ్యతలో ముద్రించి పంజాబు నలు మూలలా పంచిపెట్టబడ్డాయి. ఇంకా ఖలిస్తాన్ పోస్టులు స్టాంపులు, పాస్ పోర్టులు తయారుచేయబడ్డాయి. ఈ ఖలిస్తాన్ కరెన్సీ 'డాలర్' అని పేరు పెట్టడంలోనే అసలు కిటుకు ఎవరికయినా ఇట్టే అర్థమవుతుంది. భారత దేశం జగజిత్ చౌహాన్ పాస్‌పోర్టును రద్దు చేశాక బ్రిటన్ "మానవతా దృక్పథం"తో గుర్తింపు కార్డునిస్తే, ఇప్పుడు అమెరికా అదే "మానవతా దృక్పథం"తో అమెరికా ప్రవేశానికి వీసా యిచ్చింది!

తన ఆదేశాలను చిరసా వహించి, తన ప్రమేయం వ్యూహాలో పాలుపంచుకొనని దేశాల యెడ అమెరికా మొదటి నుండి ఇట్టి వైఖరినే ప్రదర్శిస్తూ వచ్చింది. భారతదేశ అతీత విధానం, స్వతంత్ర వైఖరి వారికి మింగుడు పడ లేదు. అందుకే ఈతన్యప్రాంతంలో గాని, కాశ్మీరులోగాని, ఇప్పుడు పంజాబులో గాని భారత దేశాన్ని ఇరకాటాన పెట్టడానికి వీలున్న దేం అవకాశాన్ని వారు జారవిడవలేదు. బ్రిటన్, అమెరికాల అడుగు జాడలలో నడిచి, "ఖలిస్తాన్ కాన్సులేట్" స్థాపనకే అనుమతించింది. కెనడా, ఇటీవల పరిస్థితుల్లో భారత దేశం తన జాతీయ సమగ్రతా పరిరక్షణకు తగు జాగరూకత వహించక తప్పదు.

— రా. రమేష్

దుర్బల వర్గాల కోసం నిర్దిష్ట కార్యక్రమాలు

వెంకటగిరి, ఫిబ్రవరి 19: రాష్ట్ర రెవిన్యూ శాఖామంత్రి శ్రీ ఎన్. జనార్దన రెడ్డి నెల్లూరు జిల్లా వెంకటగిరి తాలూకా ఒక రోజు పర్యటన సందర్భమున యీనాటి 11వ తేదీ నిండలి–వాక్యం, పెట్లూరు గ్రామాలను సందర్శించారు.

నిండలి గ్రామంలో జరిగిన సభకు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ పోరేపల్లి వెంకట సుబ్బయ్య అధ్యక్షత వహించారు. వెంకటగిరి సమితి ఇన్‌చార్జ్ అధ్యక్షుడు శ్రీ తెలికం శంకరయ్య స్వాగతం పలికారు. జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ పోరేపల్లి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ వెంకటగిరి సమితి ప్రాంతంలో 16 గ్రామాలలో 701 గృహాలు నిర్మించబడినవనియు, ఒక్కొక్క రుంటికి 1000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయబడునని తెలియజేశారు.

రెవిన్యూ శాఖామంత్రి శ్రీ ఎన్. జనార్దన రెడ్డి ప్రసంగిస్తూ రాష్ట్రంలో ప్రధాన మంత్రి మూతన 20 అంశాల కార్యక్రమం మన ఆర్థిక అభివృద్ధికి దోహదకారుగా నిలుస్తుందని బలహీనవర్గాల సముద్ధరణకు తెందినిన్ని కార్యక్రమాల అమలుకు భూమిపంపిణీ సమస్యా సత్వర పరిష్కారానికి మొత్తంలో సంస్థాగత సహకారం అందజేయడానికి చర్యలు చేయబడుతుందని చెప్పారు.

షెడ్యూల్ కులాలు, వెనుకబడిన తెగల సమాజంలోని యువతకు ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు తెందిన వ్యక్తులకు ఉపాధిగా ఇళ్ల స్థలాలు పంపిణీ చేయడం జరుగుతుందని ఇళ్ల స్థలాల పంపిణీ నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వము యింతవరకు 36 కోట్ల రూపాయలు చెలించిందని తెలియజేశారు. ఇదే గాకుండా గృహ నిర్మాణానికి ఆర్థికసహాయం ఇవ్వడానికి ప్రతియింటికి 1000 రూపాయల చొప్పున ప్రభుత్వం సహాయం చేయబడుతుందని, ఇందులో గృహ నిర్మాణ పనికరాల రూపంలో 800 రూపాయలు, కార్మికసహాయం రూపంలో 200 రూపాయల విలువైన ఆహార ధాన్యాలు అందజేయబడునని, అదనంగా 2500 రూపాయల అప్పులో మధ్యతరగతి వారికి గృహనిర్మాణానికి గూడా ప్రభుత్వము సహాయం చేస్తున్నదని తెలియజేశారు. ప్రస్తుత సంవత్సరంలో ఈ కార్యక్రమం క్రింద ప్రభుత్వం 7 కోట్ల రూపాయలు కేటాయించిందని బలహీన వర్గాల వారికి 1,10,000 ఇళ్లు నిర్మించాలని ప్రతిపాదించిందని, నిర్మించిందని తెలియజేశారు.

నిండలి గ్రామ పెద్దలు తండ్రి మరమ్మతులకు అవసరమైన గ్రామాన ఉపాధికల్పనా పథకం క్రింద 40,000 రూపాయలు మంజూరు కావించిందని తెలుపుతూ వెంటనే అమలు చేయవలసిందని సంబంధిత అధికారులను కోరారు.

పెట్లూరు జిల్లా ఇందిరా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు పెట్లూరు గ్రామ పెద్దలు వారికి, అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయడానికి తగిన చర్యలు తీసుకోవలసిందిగా శ్రీ పి. వి. కేశవులు, వెంకటగిరి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వి. జి. కె. యాదేంద్ర తదితరులు రాష్ట్ర మంత్రులకు విజ్ఞప్తి చేశారు. వెంకటగిరి నియోజకవర్గానికి వృద్ధి బ్యాంకు చైర్మన్ శ్రీ అన్నపరెడ్డి పద్మనాభరెడ్డి ఎండమూరు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

తరువాత మంత్రి శ్రీ జనార్దన రెడ్డి పెట్లూరు గ్రామాన్ని సందర్శించారు.

జంట నగరాలలో సినిమాలు

తెలుగు:

బంగారుకొడుకు — సుజర్యన్ 35, మోహన సత్యం 70, కోనార్క్, రాజేశ్వర్
మంచోమంచిపు — సంధ్య 35, శ్రీమురళి
ఏది ధర్మం ఏది న్యాయం? — సుజర్యన్ 70
వంశగౌరవం — వెంకటేశ 70, [ఇసి. బి. ఎస్.] పరమేశ్వర
వీరుండడోయ్ శ్రీమతిగారూ — దేవి 70
భలేకాపురం — సంధ్య 70, అజంతా,
మధురస్వప్నం — సంగం
వాయుదూతగారబ్బాయి — బాలాజీ
ఈశ్వర కటాక్షం — అంజలి
పట్టాభిషేకం — శ్రీదేవి, నోబుల్
మహానుభావులు — చిత్రాంజలి
మండేగుండెలు — రాధకృష్ణా
ఇద్దరు పెళ్లాలు — శ్రీలక్ష్మీటాకీస్
భాగ్యలక్ష్మి — సర్వకి
కొండవీటి సింహం — రాధిక
(ఇ. సి. బి. ఎస్.)
ప్రేమాభిషేకం — అమర్
కురుక్షేత్రం — శాంతి
లంగరుపోవాలి — బసంత్
అందగాడు — సుభాష్
పుంపోపురుషుడు — సాగర్
పిరికివాడు పుడీలు — సుధాథియేటర్స్
జ్వాల — జగన్
రాగదీపం — శారద
ప్రేమాభిషేకం — శోభన
అనురాగదేవత — రామ్‌థియేటర్
అత్తగారిపెత్తనం — అప్పర్
లవకుశ — అప్పర
సత్యహరిశ్చంద్ర — విజయలక్ష్మి

హిందీ:

జమానేకో దిఖానాహై — ఫర్‌హిన్ 70, అనంత్, అంబ, ప్రభాత్ 35, రాజా, జీలక్స్ షెయ్ థియేటర్, గోకుల్ శ్రీరమణ 70, మూరజ, శ్వ.
నాన్ బంధి — పద్మావతి 35, లక్ష్మి అలంకార్.
వెల్ అప్పర్ మారోపోలీ — వెంకటరమణ 70
యే సజదీప్యా — దిల్‌షాద్
ఇత్తెఫాక్ — రాయల్
యారానా — మనోజ్ 70
త్రిద్ధాంజలి — రామకృష్ణ 35, అశ్వ.
కాష్మీరుకి కలి — ప్రభాత్ 70
సత్యమేవ సత్యం — జయభద్ర, ప్రశాంత్
భాగ్ అప్పర్ పానీ — కుమార్.
కహాని ఏక్‌బార్‌కి — బిజూ
మొఘల్—ఎ—ఆజమ్ — అంత
సత్రంజ — నవ్‌రంగ్
పండకడి — విక్రాంతి, టాకీజ
గంగాకి సౌగంధ్ — అశోక్
మగ్‌రూర్ — విజయ్
జంగ్ — ప్రకాష్
హాకీకత్ — శ్రీదేవి
లావర్వా — లైట్‌హౌస్

ఇంగ్లీషు:

థండర్‌బాల్ — అమరావతి 70
జర్నింగ్ ట్రయిన్ — మనోహర్
కండమ్‌బోస్ — లిబర్టీ
టూర్జాన్ ది ఏప్‌మాన్ — కిశోర్
టిల్ యుయ్‌సింగ్ టుగెదర్ — రామకృష్ణ 70
ది ఇన్‌క్రెడిబుల్ హల్క్‌కమింగ్‌హోమ్ — మినీ పాలస్
పాస్ట్ ఫర్ ఆఫ్రికా — స్కైలాక్
టెన్ పీ డ్రైవ్స్ సెవ్ — సుధ 35
లిటర్స్ లవ్ ది డ్రగన్ — మంజా
ది 1000 ప్లేస్ టెయిల్ — టవారి
రన్నింగ్ టైల్డ్ — శ్రీనివాస 35
కిల్లర్ ఫిష్ — స్టెర్లింగ్ 35
ది 36త్ బంబర్ అప్ షెరిన్ — సంతోష్ 70
బార్‌సిట్ — సన్ 35
మాడ్‌మ్ రోజా — పహిన్
ది బ్లూ లాగూన్ — పరమేశ్వరి
ఎస్ 16—ది ఎయిర్‌పోర్ట్
ఆడ్ టుజే — ప్లాజా
ఫర్ ఎవర్ ఫ్రెండ్ — సత్య

ఉదయం సినిమాలు

తెలుగు:

మంచోమంచిపు — నటరాజ
ఏది ధర్మం ఏది న్యాయం? — పారడైజ్
వంశగౌరవం — అత
భలేకాపురం — విక్రాంతి, అమరావతి 70
రాధాకళ్యాణం — శాంతి
త్యాగపిత టాకీస్ — సుజర్యన్ 70
ఔభక్తివిజయం — సంగం
రాజుమహల్ — సంధ్య 70
పాడిపంటలు — శ్రీలక్ష్మీటాకీస్
పాండవవనవాసం — వెంకటేశ 70
జ్వాల — బసంత్, నర్వకి
అందగాడు — మంజా
ఆలయమణి — దేవి 70
ఏజెంట్ గోపి — సుభాష్
చిల్లరకొట్టు చిట్టెమ్మ — చిత్రాణి
పడమటిసంధ్యరాగం — మనోహర్
రక్తసింధూరం — కిశోర్
సిరిసిరిమువ్వ — శ్రీదేవి
గజేంద్రుడు — కల్పన
జీవితరంగం — వెంకటరమణ 70
చెప్పిందిచేస్తా — జగత్
ఇన్‌స్పెక్టర్ భార్య — అప్పర
శారద — నోబుల్
సవాల్ కువివాల్ — విజయలక్ష్మి

హిందీ:

యోసజదీకియా — సంగీత్
యుద్ధ — జయభద్ర
శ్రద్ధాంజలి — ప్రశాంత్
ఎస్ ఈవెనింగ్ ఇన్ పారిస్ — ఫహిన్
ఆర్మాన్ — సన్ 35
పాయల్ కీజంకార్ — దిల్‌షాద్
అహిస్తా అహిస్తా — ఫర్‌హిన్ 70
సురక్షా — మనోశ్వరి 70
జియోతోఐసాజియో — రాయల్
దోగజు జీనేకే నీచే — అశోక్
చోరోంకీ బారత్ — నవ్‌రంగ్
దిల్‌దేకేదేఖో — లిబర్టీ,

ఇంగ్లీషు:

స్లైమ్ — సంగీత్ [1.45]
షీ — పరమేశ్వరి

కన్నడం

గాలిజాట — శ్రీనివాస 35

తమిళం:

కీలవానం శివక్కుం — ప్లాజా

పెండేకంటి రాక

హైదరాబాద్, ఫిబ్రవరి 19: దేశీయాంగ, పార్లమెంటరీ వ్యవహారాల సహాయమంత్రి శ్రీ పెండేకంటి వెంకట సుబ్బయ్య రేపిక్కడికి ఢిల్లీ నుంచి వస్తున్నారు. లేక్‌వ్యూ అతిథి గృహంలో [illegible]



చిత్రసమీక్ష

'వంశగౌరవం'

పల్లెదయాలను స్పందింపజేసే, రసపూరితి కలిగించే ఉత్తమ కథా చిత్రం. అభివృద్ధి 'వంశగౌరవం' వరువు, ప్రతిష్ఠ, ధనం, వంశగౌరవాలే సర్వస్వంగా భావించే వ్యక్తుల మనతాపాలకు దూరమయి అనుభవించే అవేదనకు రసపత్రమయిన రూపకల్పన ఈ చిత్రం.

కృష్ణశాస్త్రి రాజశేఖరం డబ్బు మనిషి. వంశగౌరవం అతని పూపిరి, కోటలాంటిఇంటికి అతడు పురిరాజు. అతని భార్య లక్ష్మి పతి భక్తిపరాయణురాలు.

లక్ష్మికి లేకలేక ఆడబిడ్డ జన్మిస్తుంది. విధి ఆడిన వింత నాటకంలో ఆమె కన్న బిడ్డను గుర్తించలేని విషమ సమస్య ఎదురవుతుంది. కళ్యాణి అనే నర్సుకి కన్న బిడ్డను కూడా తనే పెంచవలసి వస్తుంది. ఆ ఇద్దరిలో ఎవరు తన బిడ్డో తెలియని విషమసమస్య, ఇది రాజశేఖరానికి తెలియదు. అతని స్నేహితుడు జగన్నాథం, లక్ష్మి, లేడీ డాక్టర్ సుధనే ఉండిపోతుంది ఈ రహస్యం. శశి రేఖ అని వారిద్దరికీ నామకరణం చేస్తాడు రాజశేఖరం.

కాలచక్రం తిరిగిపోతుంది. శశి రేఖలలో యవ్వన సంప్రదోదయం అవుతుంది. కాలేజీలో చదువుతున్న రవికి శశి మనసిస్తుంది. రవి సంపన్నుడు కావడంతో రాజశేఖరం వారి ప్రేమకు అడ్డుపడాడు.

జగన్నాథం వ్యాపారాలలో నష్టపోతాడు. మాటపాయం చేయడానికి రాజశేఖరం నిరాకరించి చులకన చేస్తాడు. తన శశి పెళ్లి నిశ్చితార్థానికి కూడా అతడిని ఆహ్వానించడు. అయినా పిలవని పేరంటానికి భార్యతో సహా వస్తాడు జగన్నాథం. రాజశేఖరం అతని ఉనికిని కూడా గమనించనట్లు నటిస్తాడు. జగన్నాథంలో ఆగ్రహ జ్వాల రేగింది అతని కుమార్తెల జన్మరహస్యం బయట పెట్టి నలుగురిలో రాజశేఖరాన్ని నవ్వులపాలు చేస్తాడు. రాజశేఖరం 'వంశ గౌరవం' భవనం పునాదులు ఒక్కసారిగా కదిరిపోయాయి? ఒకవర్తకుమార్తె సుఖపుత్రుడు కన్నుకూతురిగా చూడటమా? అతని రక్త వాలాలు తెలిపాయాయి. కాని వర్తకి కూతురు ఎవరో తెలిసేదెలా? ఈ సమస్య తన ప్రాణ త్యాగం వల్లనే పరిష్కారమవుతుందని శశి నిర్ణయించుకుంది. ఇంటి నుంచి వెళ్లిపోతుంది.

ఇలేశ్వరం తీవ్ర మానసిక సంఘర్షణలో పడిపోతాడు. మిథ్యా వంశ గౌరవం కంటే, డబ్బు కంటే త్యాగం, స్నేహం, ప్రేమ గొప్పవని చివరికి తెలుసుకుంటాడు.

రాజశేఖరంగా శోభన్ బాబు అద్భుతియంగా నటించాడు. ఆయన నట జీవితంలో ఈ చిత్రం ఒక మచ్చుపూస. లక్ష్మిగా సుజాత ఆ పాత్రలో జీవించింది.

'నటరాజ'గా నల్లనారాయణ ఒక విలక్షణ పాత్రలో కనిపిస్తాడు.

విజయశాంతి చక్కని నటనను ప్రదర్శించి తనకు మంచి భవిష్యత్తు ఉందని నిరూపించుకుంది.

రమణమూర్తి, అల్లురామలింగయ్య, భానుచందర్, రాజా, గీత ఇతర ముఖ్య పాత్రలలో కనిపిస్తారు.

తొలి ప్రయత్నంలోనే దర్శకుడు ఎన్. రవీంద్రరెడ్డి విజయం సాధించాడు. చిత్రాన్ని రసవత్తరంగా తీర్చిదిద్దటానికి ఆయన చేసిన కృషి దీక్ష అడుగడుగునా కనిపిస్తుంది.

వెంకట్ ఛాయాగ్రహణం చక్కగా ఉంది.

వేటూరి సుందరరామమూర్తి మధుర గీతాలకు చక్రవర్తి శ్రావ్యమయిన బాణీలు సమకూర్చారు.

అసమర్థతకు తావులేని నమ్మని కుటుంబ కథా చిత్రాన్ని అందించిన నిర్మాతలు జాగర్లమూడి అదినారాయణరావు, రవి అంజనెయులు అభినందనీయులు.

'శాయికృష్ణ' సంస్థ ద్వారా ఈ చిత్రం విడుదల అయింది.

— మధుర



మా అభిమానగారు ఆలోచిస్తూ ఆలోచిస్తూ ఆలోచించి ఆలోచించి ఆలోచించి

సీరియల్

కామినేని కృష్ణకుమారి

[నిన్నటి సంచిక తరువాయి]

48

రంగడి తల్లి నాంచారమ్మ ఆ రోజు అర్ధరాత్రప్పుడు రంగడలా అని ఆజా, అయిపూ లేకుండా పోయేసరికి కొడుకేమైపోతాడోనని మనసులో దిగులేసుకుంది. చిన్నప టినుండీ కష్టపడి తల్లీ, తండ్రిని పోషించాడు. వాడి రెక్కల కష్టంతో బతికి వాడినంతగా శిక్షించటం పాపమేనేమో? అదు మనుసుపడి పార్వతిని చేసుకుంటానన్నాడు. ఈడొచ్చినా పెళ్లిజెయ్యమని అమ్మకూ, అయ్యనూ, అన్నల్నీ అడగలేదుగా? ఆడికై ఆడే చేసుకుంటానన్నాడు. దానికి చిన్నకోడలు గోరంతలు కొండంతలుగాజేసి, ఆడ్ని బలవంతంగా కట్టిపడేయించింది. బిడ్డ మనసు పార్వతి దక్కలేదని ఎంతగా అల్లాడిపోయిందో? అంతోటి అల్లాడకపోతే అంత కోపంతో నా కెవరూలేరు. నేనెవరికీ లేనని, జన్మలో నా ముఖం మీకు చూపించనని పోతాడా? పోయినోడు తిరిగి రాకుండా ఇన్నాళ్ళుంటాడా? ఆడి మనసెంతగా ఇరిగిపోయిందో? అనుకునేసరికి కడుపులో దుఃఖం పొంగుకొచ్చింది. చానాసేపు ఏడుస్తూ వుండిపోయింది. పనికిపోయి రంగధారి తిరిగొచ్చాడు. వస్తూనే ఏడుస్తున్న పెళ్ళాన్నిజూసి "ఎందుకే! ఏడుపు? ఆడేమైపోతాడోననేగా? ఎక్కడోచోట క్షేమాళ్ళుంటాడు. మళ్ళీ గాలిమళ్ళగానే ఆడే తిరిగొస్తాడు. ఆడికోసం ఏడిశేడిసి వున్నరోగం ముదరబెట్టుకోమాక" అని ధైర్యం చెప్పాడు. పెళ్ళానికైతే ధైర్యం చెప్పాడుగాని మనసులో రంగడేమైపోయాడోనని అతనికీ బాధగానేవుంది. దానికి తగినట్లు కొడుకులూ, కోడళ్ళూ తమనిగురించి ఆజా గతి పట్టించుకోకపోవటంతో మనసులో దిగులుతో ఇరువురూ మరింత దిగజారిపోసాగారు.

పార్వతి చచ్చిపోయిందన్న కబురు ఇనగానే నాంచారమ్మకు కడుపులో చెయ్యి పెట్టి దేవినట్లయింది. మతంకాడ్డించి ఏప్పడింటికొచ్చినా "అత్తా బాగున్నానా?" అంటూ ఇంటికొచ్చి పలకరించి వెళ్ళేది. పిచ్చిమోడు మొగుడు చేతిలో ఎన్ని బాధలుపడిందో? భూదేవి కున్నంత ఓర్పువున్న పార్వతే చెల్లాపిడి నిలువునా ప్రాణం తీసుకున్నదంటే ఆడెంతటి కసాయోడో అయుండాలి. నాలుగు గొడ్లున్న చోట పాడుచుకోకుండానూ, నలుగురు మడుమలుండాక మాట అనుకోకుండానూ వుండకన్నట్టు పక్క పక్క ఇళ్ళయ్యి ఏదో తగాదా ఆడుకున్నంత మాత్రాన పోయిన్మి వంతానికిపోవటమేనా? ఏలగాళ్ళిద్దరూ మనసుపడ్డారు. ఏదోచేస్తాంలే అని అనుకోకుండా, బస్తీలోవున్న మేనల్లుడంటూ దాని చూపు ముందునుంచీ మక్కల్లోనేవుంది. ఆ చూపు అక్కడుండగానే వుత్తవున్నాడికి తనతో తగాదా ఏమికుంది. మధ్యనుండి మూడోకోడలు అటూ ఇటూ పుల్లలేసి ఎగదోసి ఇనోదం జూడబట్టే ఆ తగాదాల్లో కొడుకు బతుకు బండలయిపోయింది. ఆళ్ళేదో మాట్లాడుకుని తెచిపోదామనుకోగానే పెద్దగా రాద్ధాంతంచేసి ఆడ్ని కట్టి ఏడేయించాలా? అంతా ప్రేరబ్దం! అనుకుని కూతురు పోయిందని మనేదతో మంచమెక్కిన పోలమ్మను పలకరించేందుకు వెళ్ళింది.

నాంచారమ్మను చూసిన పోలమ్మకు దుఃఖం ఆగలేదు. బిడ్డ మూడు ముళ్ళూ పడేదాకా రంగడు రంగడంటూ కలవరించింది. ఆడికిచ్చి చేసినా వున్న వొళ్ళో కళ్ళముందు వుండేదేమో? నడుంకున్నోడు, ఉద్దేగంజేత్తూ బస్తీలో వుంటాడు. కూతురు సుఖపడుతుందని చేశానుగాని ఆడిట్టా అద్దంతరాన పిద్దుగూకిపోతాడని అనుకోలేదు. ఉత్తర మొచినప్పుడెళ్ళితేనే బిడ్డ కళ్ళల్లో వూపిరెట్టుకోని వుండాది. నాతో ఏదో చెప్పాలని ఎంతగానో ఎదురుచూసింది. చేనే తల్లీ, కూతురూ తనను ఏనుకుపడ్డారని ఈపరాలు ఎక్కడుకుంటుందోనని ఏదీ మాట్లాడే అవకాశం ఇవలేదు. బిడ్డ నానాడే ఎంటబెట్టు కొచ్చుంటే బతికుండేదేమో? కన్నానే గాని దాన్ని ఏనాడూ ఆరసుద్దంగ జూసుకున్నాను? బడికంపినన్నాళ్ళు నాకు మతంకాడ పనితో తీరేదికాదు. కాస్త అది చేతికొచ్చిందంటే దాన్నక్కడ పనికిబెట్టి నేను కూలికిబోవటం, రాత్రిపూటకూడా ఆరక్కడే వుంచుకోవటం ఎప్పుడన్నా ఎల్లి చూళుకొచ్చుకోవటమేగాని, ఏనాడూ మనసుదీరా ఏళ్ళోపి, తం దువ్వి అన్నమెట్టుకోలే"దని ఏడుస్తూ నాంచారమ్మతో కడుపులో బాధ ఎల్లబోసుకుంది.

"వూరుకోవే పోలమ్మా! నా కొడుకు రాలేదని నేనూ, ఏ కూతురు పోయిందని మవ్వూ ఇట్టా దిగులుతో కుళ్ళిపోవటమేగాని చేసేదేమన్నా వుందా?" అని ఓదార్చింది.

ఆయినా పోలమ్మ పార్వతిని మర్చిపోలేక రాత్రనక, పగలనక ఏడతెరిపి లేకుండ ఏడుస్తూ దిగులుతో ముంచమెక్కింది. దానితో వెంకట్రావుడు జీతం పని మానేసి కూతురు పోయిందన్న బాధను గుండెలోనే దాచుకుని, ఇంటిపట్టుపుండి పెళ్ళాన్ని పిల్లల్ని చూసుకోసాగాడు.

నాంచారమ్మకు ఒంట్లోవున్న నంజు రోగం ముదిరిపోయి, కోడళ్ళు సరిగా చూడక పొయ్యేసరికి దిగులుతో మరింత నీరసించిపోయి గంజినీళ్ళన్నా ఇమడక "రంగా! రంగా!" అంటూ కలవరిస్తూ కన్నుమూసింది. నాంచారమ్మ చావు వాడకట్టు అందరినీ నిలువునా కదిలించేసింది. రంగడు అప్పుడన్నా వచ్చి తల్లిని ఆఖరిచూపు చూసాడని అంతా ఎంతగానో ఎదురుచూశారు. కాని వాడు రానేలేదు.

[కొనసాగుంది.]

"తల్లి కోడుకుల అనుబంధం"లో రాజ్యలక్ష్మి

"మహా శివరాత్రి"నాడు ఏం చెయ్యాలి?

ప్రతి సంవత్సరం మాఘ బహుళ చతుర్దశి దినము శుభప్రదమైన 'మహాశివరాత్రి' అనుపేర ప్రసిద్ధికెక్కినది. "శివ" శబ్దముయొక్క అర్థాన్ని బ్రహ్మవైవర్త పురాణములో ఇలానుదువబడియున్నది —

పాపఘ్నే వర్తతే 'శి'శ్చ 'వ'శ్చ
ముక్తిప్రదేతథా
పాపఘ్నే మోక్షదోనృణాం
శివస్తేన ప్రకీర్తితః

—'శి'వర్ణం పాపాలను నటాపంచలము చేస్తుందనీ, 'వ'వర్ణం ముక్తిదాయకమని భావము. 'శివరాత్రి' అనుపదము విట్టు వ్రత సంబంధమైన అర్థాన్ని సూచిస్తుందో అలాగే లాక్షణికంగా శివరాత్రి' శబ్దంకూడ శివరాత్రి వ్రతమునే అర్థాన్ని సూచిస్తుందని 'నిర్ణయసింధు వ్యాఖ్యాత' మడివియున్నాడు

"శివప్రియాత రుపాసనార్థా రాత్రి. శివరాత్రిః"

జ్యోతిర్లింగ స్వరూపుడైన పర్వేశ్వరుడు సాక్షాత్కరించిన మహత్తర పర్వదినం మహాశివరాత్రి.

మాఘేకృష్ణ చతుర్దశ్యాం
ఆదిదేవో మహానిశి
శివలింగత యోద్భూతః
కోటిసూర్య సమప్రభః
తస్మాచ్చివ స్సయారాత్రిః
సమ్యాతా శివప్రియా
తస్యాం పర్వేషు లింగేషు
సదా సంక్రమతే పాంః

మాఘకృష్ణ చతుర్దశినాటి రాత్రి వేళ ఆ శంకరుడు లింగరూపంలో కోటి సూర్యప్రభతో అవతరించెను. కనుక అనాడు 'మహాశివరాత్రి'గా వ్యవహరించబడినది.

'శివరాత్రి కి సంబంధించిన పురాణగాథలు కూడ కాననగును. ఒక అద్భుత తేజము జ్యోతిర్స్తంభమయమై బ్రహ్మాండమంతటా ఆవరించి విరాజిల్లుచుండగా. ఆదేమిటో ఆమూలాగ్రంగా తెలుసుకొనుటకు బ్రహ్మ, విష్ణువులు హంస, వరాహరూపధారులై బయలుదేరారట. బ్రహ్మ హంస రూపములో అగ్రాన్ని అన్వేషించటానికి, విష్ణువు వరాహరూపంలో నేలమ త్రవ్వుకుంటూ వెళ్ళి మూలాన్ని తెలుసుకోటానికి ప్రయత్నించగా ఫలితం లేకపోయింది. అప్పుడు శివుడు స్తంభములోనుంచి లింగాకారుడై ప్రత్యక్షమై వారి కి వరములొసగెనని, అట్లు బ్రహ్మవిష్ణువులిరువురూ శివునివరాలందిన శుభరాత్రియే శివరాత్రియని శివరహస్య ఖండములో చెప్పబడినది.

శివరాత్రి వ్రతమహాత్మ్యమును గురించి మహాభారతమున శాంతి పర్వములో చిత్రభానునికథ ముఖ్యముగా నెన్నదగినది. పూర్వము సుస్వరుడను బోయవాడు ఒకనాడు వేటకువెళ్ళి ఒక జింకను వధించి ఇంతలో చీకటిపడుటచే అరణ్య మార్గమున ఇంటికి వెళ్ళజాలక ప్రాణరక్షణకై ఒక బిల్వవృక్షమెక్కి భార్యా సుతులను తలచుకొని కన్నీరు కురిపించుచూ, ఏమియునూ తోచక బిల్వపత్రాలు త్రుంచి వేయుచుండెను. ఆ కన్నీరు, బిల్వపత్రి చెట్లుక్రింద మవ్వు శివలింగముపై పడుచుండెను. తెల్లవారగానే జింకనుమోసికొని ఇంటికేగి దానిని వండుకొని భుజింపబోవు సమయమున ఒకానొక అభ్యాగతుడురాగా అతనికి తొలుతవడ్డించి పిదప తాను తన కుటుంబములోకలిసి భుజించెనట. శివరాత్రి నాడు అజ్ఞానముతోనైనా వ్యాధుడు శివునకు కన్నీటితో అభిషేకంచేసి బిల్వార్చన చేయుటవలన, ఆ పుణ్యవశమున అతని మరణానంతరం అతనికి శివసాయుజ్యము లభించెను. మరుజన్మమున చిత్రభానుడను రాజుగ జన్మించెని భారతమున భీష్ముడు శివరాత్రి మహాత్మ్యము నుగ్గడించెను.

మహాశివరాత్రినాడు మూడు ప్రధాన విధులు ఆచరణీయాలుగా చెప్పబడినవి. 1. లింగాభిషేకం 2. ఉపవాసం 3. జాగరణం. భగవంతుడు ప్రసాదించిన జ్ఞానామృతంతో ఆత్మప్రక్షాళనగావించుకొని శివలింగాన్ని అభిషేకించాలనీ, ఉపవాసం అంటే శివసాన్నిధ్యంలో వాసం చేయడం, అనగా కామ క్రోధ లోభాది విషయవికారాలను వర్జించి దైవ సాన్నిధ్యంలో ఉండాలనీ, అటుతర్వాత జాగరణం చేయాలని వ్రతగ్రంథ నిర్దేశం. జాగరణం అనగా అజ్ఞానాంధకారంలో తలెత్తి మనమీద దాడిచేసే అరిషడ్వర్గాన్ని గుర్తించి సావధానంతో మేలోకొని వుండటం అని అర్థం.

శివరాత్రిరోజున ఉపవసించి రాత్రి నాలుగు యామాల్లోను పాలు పెరుగులు అర్చనాభిషేకాలు జరిపి, పంచాక్షరీ మంత్రాన్ని క్రమవృద్ధితో జపించి రాత్రంతయూ శివస్మరణ గావించుచూ లేక శివలీలల పారాయణం చేయుచూ గడిపి శివభక్తులకు దాన, భోజన, దక్షిణాదులను సమర్పించాలని శివరాత్రి వ్రతవిధాన్ని శివపురాణం చెప్పియున్నది.

—మారుతి.

మనసినిమాలు

ఎలా సాధ్యం?

మన సినిమాలలో హీరో అద్దములను పైలము పగులగొట్టుకొని దూకును. కాని అతనికి చిన్న గాయమైనా అవ్వదు. ఇదెలా సాధ్యం? —జాన వెంకటేశ్వరరావు, మారి.

మనసినిమాలు శిరిక్షకింద పచురించినలేఖలు వ్రాసిన వారికి ఒక నెల రోజుల పాటు 'ఆంధ్రపత్రిక' దిన పత్రిక పంపుతాము.

మహిళావాణి

★ పెళ్ళికట్నం : తల్లి దండ్రులు ఇచ్చుకొనే చిన్న కానుక.

★ వర్ణాంతర వివాహాలు : ఇవివుంటేకాని మన హిందూ సంస్కృతికి వచ్చే లాంటివి.

★ ప్రేమ వివాహాలు : ముందు విరోదముగాను మళ్ళీ విషాదముగాను ఉంటాయి.

★ వేటి సినిమాలు : తక్కువఖర్చుతో ఎక్కువ వినోదము విజ్ఞానము పొందవచ్చు.

★ నేటి రాజకీయాలు : రణులు మారే ఊసరవెల్లి లాంటివి.

★ నేటి వెలలు : నిమిష నిమిషానికి మారే అలలు లాంటివి.

★ నేటి విద్య : మానవ చైతన్యానికి మంచి మార్గదర్శి.

శ్రీమతి ఎస్. షాజిదా పర్వీన్, కడప

★ వరకట్నం : వరకట్నం అనాదిగా వస్తున్న ఆచారం దీనిని నిర్మూలించలేరు.

★ వర్ణాంతర వివాహాలు : వర్ణాంతర వివాహం వలన కులాల వ్యవస్థ రూపు మాసగిలదు.

★ ప్రేమ వివాహాలు : ప్రేమ వివాహాలు చేసుకోవటమే శ్రేయస్కరం. కాని ఇది బంధువులకు దూరమగుట జరుగును. వారి సుఖపడుట లేదు.

★ నేటి సినిమాలు : ఆనందమునకు మాత్రమే పనికి వస్తాయి.

★ మన వనలలు : తుదువుతున్నంత సేపు పూలో కంళ్ళకి తీపుకెళ్లడం తప్ప దానిలో ఏమీ ప్రత్యేకత ఉండదు.

★ నెటి వెలలు : ధరలు ఆకాశాన్నంటుతున్నాయి.

★ నేటి విద్య : చదువు కన్న డబ్బు గల వాడిదాట్లోగాని, బాక్ వర్డ్ క్లాస్ లో కాని పుట్టగూడదు.

వై. ఉషారాణి, పటమట.

పొగాకు క్యూరింగ్‌కు లాభసాటి అయిన సాదనం

మంటాడ, ఫిబ్రవరి 19 : పొగాకు క్యూరింగ్‌లో ఇంధనాన్ని పొదుపు చేయటానికి ఐ. టి. ఎస్., ఐ. ఎస్. టి.డి. శాస్త్రవేత్తలు సంయుక్తంగా చేసిన కృషి ఫలితంగా ఐ టి ఎస్. జాకెట్ అనే నూతన పరికరమును జపానునుండి మన దేశమునకు దిగుమతి చేయబడినదని, పొగాకు క్యూరింగులో ఇంధనాన్నిపొదుపు చేయడానికి జపాన్ శాస్త్రవేత్తలు కనిపెట్టిన జాకెట్ అనే పరికరంపై ఐ. ఎస్. టి. డి., ఐ. టి. ఎస్. సంస్థల సాంకేతిక నిపుణులు దాని జనరల్ మేనేజరు డాక్టర్ టి. డి ప్రసాదరావు, ఐ. ఎస్. టి. డి. రాజమండ్రి డెవలప్‌మెంట్ మేనేజరు డాక్టర్ ఇంజేటి రవీంద్ర పరిశోధనలు జరిపి 1981లో మిమ్మిరూరులోని రైతులకు అందజేసి, ఈ సంవత్సరం నుండిమన ఆంధ్రరాష్ట్ర పొగాకు రైతులకు ఈ పరికరం సరఫరా చేయుటకు ఏర్పాట్లుచేశారని, వాతావరణం చల్లగా ఉండే ప్రదేశాల్లో వర్జీనియా పొగాకు క్యూరింగ్ చేయుటం, బ్యారన్ ఉష్ణోగ్రత నిర్ణీత పద్ధతిలో పెంచడం కష్టసాధ్యమవుతుందని, అలాంటి ప్రదేశాల్లో ఈ పరికరాన్ని అమర్చితే క్యూరింగ్ సులభతరం కావటమే కాకుండా, 20 గంటల సమయము కూడా కలిసి వస్తుందని, ఈ పరికరంవల్ల ఇంచుమించు ఐదో వంతు బొగ్గు [ఇంధనం] ఆదా అవుతుందని ఇలా ఆదా అయిన బొగ్గు సంవత్సరానికి 1 లక్ష టన్నులుండగలదని, రాజమండ్రి ఐ. ఎస్. టి. డి. డెవలప్‌మెంట్ మేనేజర్ శ్రీ ఇంజేటి రవీంద్ర తెలిపారు.

బ్యారన్‌ను వేడి చేసే ముద్దు గొట్టానికి ఈ జాకెట్‌ను అమర్చటం వలన గొట్టపు పైభాగములో ఉండే పొగాకు కాలిపోవటం గాని, చెడిపోవుటగాని జరుగదని, దీని నిర్మాణమునకు 450 రూపాయలుఖర్చు కాగలదని, దీనిలో 50 శాతం సబ్సిడీగా ప్రభుత్వంవారు యిచ్చు ఏర్పాట్లు జరిగిందని, ఆయన తెలిపారు.

ఒక బ్యారెన్‌లో ఆరు నుండి 8 ఎకరాల వరకు క్యూరింగ్ చేయవచ్చునని. దీనివి వాడుట వలన అభివృద్ధిమార్గములు రావని, ఆకులలో తెను ఎక్కువగా ఉన్నప్పుడు మచ్చలుకూడ రాకుండ నాణ్యమైన పొగాకు దిగుబడి కాగలదని ఆయన అన్నారు. నేపాల్, నైజీరియా, కీన్యాలు, బంగ్లాదేశ్ మొదలగు ఇతర దేశస్థులు కూడ ఈ పరికరం తీసుకువెళ్లుటకు ఆత్రుత చెందుతున్నారని, మన ఆంధ్రప్రదేశ్ రైతు సోదరులంతా ఈ జాకెట్ పరికరం వాడి ఇంధనం, కాలం, ధనం, ఆదా చేసుకుని చేలు జాతి పొగాకు దిగుమతి చేసుకుని లాభపడవలసినదిగా రాజమండ్రి ఐ. ఎస్. టి. డి. డెవలప్‌మెంట్ మేనేజరు శ్రీ ఇంజేటి రవీంద్ర, ఉయ్యూరులో పత్రికా గోష్ఠిలో తెలిపారు. ఈపరికరం వాడుట వలన రైతులకు పెలుకు వెయ్యి రూపాయలు ఆదా కల్గునని. ఇప్పటికే దీని ఉపయోగం తెలుసుకొన్న రైతులు విరివిగా వాడుటకు ఆసక్తి చూపుతున్నారని శ్రీ రవీంద్ర అన్నారు.

నగర జీవితం

నగర జీవితం
వాయువేగం
వాతావరణం పర్యం
కాలుష్యపరగ ప్రవాహం
ఇళ్ళకోసం రోడ్సీలోకి
చొచ్చుకుంటున్నంత జనం
ఘోరాలు కళ్లెదుటే
జరిగినా, జరిగినా
ఏమి పట్టించుకోని
ఆత్మవంచకులుంటున్న
మహానగరం!

—ఎస్. ఎస్. రెడ్డి



"నా తల జుట్టు ఒత్తుగా నిగనిగ లాడుతూ పెరగ డానికి కారణము"

V.V.D

కొబ్బరి నూనె

మీకు కావలసిన రకరకాల ప్యాకింగులలో లభిస్తుంది

V. V. ధనుష్కోటి నాడార్ & సన్స్
తూత్తుకుడి-628 001

కిష్కింధా కాండ

యామిజాల పద్మనాభ స్వామి

61వ సర్గ

మహర్షిణా హతంభూయః
సన్నివర్త్యాథ నంత్రశయం
యత్నేనమహతా హ్యస్మిన్
పునస్సంధాయ పక్షౌ 12
యత్నేన మహతా భూయః
భాస్కరః ప్రతిలోకితః
తుల్యః పృథ్వీ ప్రమాణేన
భాస్కరః ప్రతిభాతినా 13

మనసు చప్పనట యింది. అతి ప్రయత్నం మీద మనసునూ కంటినీ పదిలపరుచుకుని సూర్యుణ్ణి చూస్తే ఆయన భూమండల ప్రమాణముగా కనిపించాడు.

జటాయుర్మా మనాస్పృచ్ఛ
నిపపాత మహీంతతః
తం దృష్ట్వా తూర్ణమాకాశా
దాత్మానం ముక్తవానహం 14

అంతలో జటాయువు నాతో ఏమీ అనకదబ్బున క్రిందపడాడు. వాణ్ణి రక్షించాలని నేను వెంటనే ఆకాశమార్గము నుంచి వానిమీదికి రెక్కలను అచ్ఛాదించి వచ్చాను.

పక్షౌభ్యాంచ మయాగుప్తో
జటాయుర్న ప్రదహ్యతే
ప్రమాదాత్పతత నిర్గతః
పతన్నాయు పథాదహమ్ 15

రెక్కలతో కప్పి జటాయువుకి సూర్యకిరణ స్పర్శలేకుండా చేసినందువలన వాడికి నిబాధాలేకపోయింది. నేను వాయుమార్గమునందు ప్రమాదవశాత్తు సూర్య కిరణాల బారినుంచి తప్పించుకోలేక కాలిపోయాను.

ఆతంకేతం నిపతితం
జనస్థానే జటాయుషం
ఆహంతు పతితో వింధ్యే
దగ్ధపక్షో జడీకృతః 16

ఆ పడడం మా తమ్ముడు జనస్థానమునందు పడిఉంటాడని అనుమానిస్తాను. నేనుమాత్రం రెక్కలుకాలి బుద్ధిమొద్దుపారి యీ వింధ్యగిరి మీద పడ్డాను.

రాజ్యేనహీనో భ్రాతాచ
పక్షాభ్యాం వికలేణచ
సర్వథామద్య మేచ్ఛేచ్చన్
పతిష్యే శిఖరాదిరేః 17

రాజ్యం, తమ్ముడు, రెక్కలు, బలం — అన్నీపోయి ఎందుకీ మొండిబతుకు అని కొండ శిఖరంమీంచి పడిచావాలని అనుకొన్నాను.

ఇది 61 — సర్గ.

(సశేషం)

మా ఊరి సమస్య

(ఈ కింది మా వూరి సమస్య పంపిన వారందరికీ ఒక నెల రోజుల పాటు 'ఆంధ్రపత్రిక' పంపుతాము. పాఠకుల్ని బట్టి విజయవాడ, హైదరాబాద్ ఏడిషన్‌లలో వీరో ఒకటి పంపుతాము. ఈ సమస్య పోస్టు కార్డుపై మాత్రమే వ్రాసి పంపాలి)

పలెర్ల మూడి

ఇక్కడ 8000 మంది జనం ఉన్నారు. వారికి గ్రంథాలయం లేదు.

కె. పరందామయ్య, పలెర్ల మూడి, నూజివీడు తాలూకా (కృష్ణా)

జవుకులకొత్తపల్లి

మాఊరి బడికి తగిన భవనంలేదు.

ఎమ్. రామమోహనరావు, జవుకుల కొత్తపల్లి, పయా ఒ. డి. సెం, కదిరి తాలూకా (అనంతపురం)

పోతారెడ్డిపేట

కరెంటు ఉండికాని మాఊరిలో వీధి దీపాలు వెలగవు.

డి. ఎ. గౌడు, అధ్యక్షుడు, నెహ్రూ యువకేంద్రం, పోతారెడ్డిపేట, దుబ్బాక తాలూకా (మెదక్) 502102

చిత్రఫలం

20-2-1982 శనివారం
శక సం. 1903 ఫాల్గుణం—1

* మేషం : ఎలాగైనా ఆదాయ ముంటుంది. అనుకోనివిధంగా డబ్బు చేతికందుతుంది. రాజకీయంగా మీరు ఏదైనా ప్రయత్నంచేస్తే సఫలీకృతులవుతారు.
* వృషభం : వయసుమీరినవారు ఈ దినం ఆరోగ్యవిషయంలో జాగ్రత్తగా ఉండాలి. మీ వ్యాపారం సుకరంగా సాగిపోతుంది. రాజకీయాలలో ప్రవేశంఉండే రాణింపుఉంటే దినం.
* మిథునం : వేళ అతిక్రమించి భోజనంచేయబోతారు, అంటే అంత ప్రాముఖ్యమైనపని ఏదో తగులుతుందని అర్థం. శ్రమిస్తే మేలుంటుంది, గ్రహించండి.
* కర్కాటకం : సులభంగా పనులు నెరవేరగలవు. అనవసరమైన ఖర్చులు కూడా తగిలే వ్యవహారాలుంటాయి. కొందరకు ప్రయాణానుకూలత కూడా చెప్పదగిన దినమే.
* సింహం: అనుకోకుండా ధనాదాయం గలదినం. మీకొరకు బంధువులు యింటికి సంభాషణనిమిత్తమై రాగలరు. వ్యాపారంలో ఆ ను కొ న ని ప్రగతి కనిపిస్తుంది.
* కన్య : ఆరోగ్యం హాయిగాఉంటుంది గాన, పగంలోపదలిన కార్యాలు నిర్విఘ్నంగా నెరవేర్చికోవటం కొరకు యత్నించండి. మిత్రులను కలిసికోనున్నారు.
* తుల: పోయినవస్తువులు సేకరించుకొనే ప్రయత్నంతో దినం గడచిపోతుంది. ఉత్తరాలమూలాన మీరు ఆశించినవిషయాలు తెలిసికొంటారు.
* వృశ్చికం: మీప్రయత్నాలు ఫలవంతమవుతవి. నూతన వ్యాపారమయితే ధైర్యంగా దిగవలసిన దినం. రాజకీయవాదులకు అఖండంగా యోగాలివ్వదిగల దినం.
* ధనుస్సు ఒకానొక వ్యాపార ప్రయత్నం సగంలోఆగిపోయి ఉంటుంది. అట్టి విషయానికి ప్రగతిగల దినం. సర్వవిధాలా మీకు మేలుచేకూరగల దినమే.
* మకరం : అధికారుల వలన జరుగవలసిన పనులు సుకరంగా నెరవేరగలవు డబ్బు ఎలాగో చేతికిఅందగల దినం. కోర్టుకచ్చేరి వ్యవహారాలుంటే యింకా వాయిదాపడే అవకాశమున్నది.
* కుంభం : కళాసాహిత్య రంగంలో ప్రవేశంఆశించినా, ధనం ఆశించినా, అనుకూలమే వ్యాపారలోపం చెప్పనీలులేని దినం, గ్రహించాలి.
* మీనం : అనుకొనని విధంగా ఒకానొకవిషయం, మీకు అనుకూలంగా, లాభదాయకంగా నెరవేరగలదినం. ఉద్యోగంలో ప్రగతిగాని, మార్పుగాని ఆశింపరాని దినం ఈ దినంలో శ్రమిస్తే స్వల్పదాయమున్నది.

విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి

ఆంధ్రచిత్ర వారపత్రిక

5-3-82 సంచిక

ముఖచిత్రం

కృష్ణా, జయప్రద

కథలు :

4 — పాలవెల్లి / అధికారి-అంతరాత్మ / మనస్తత్వాలు / ఆడది

సీరియల్స్ :

2 — తార / మనసు కథ

వ్యాసాలు — శీర్షికలు : టెలిఫోన్ ద్వారా వ్యాధి నిర్ణయం, ఉంగేగింపు, ఉత్తమ భూషణం ఏది (ధర్మ పథం), వంటలు, డాక్టరు ఎంపోలు, బొమ్మల మహాభారతం, సినిమా, గేయాలు, కార్టూన్లు మొదలగునవి.

పాకిస్తాన్‌కు సహాయం: రీగన్‌కు కితాబు

న్యూయార్క్, ఫిబ్రవరి 20

పాకిస్తాన్‌కు 3.2 బి. డాలర్ల సైనిక ఆర్థిక సహాయ కార్యక్రమం ద్వారా, 40 ఎఫ్-16 యుద్ధ విమానాల అమ్మకం ద్వారా పాకిస్తాన్‌కు భద్రత సంపాదించా అన్న శ్రీ రీగన్ కార్యక్రమాన్ని అంతర్జాతీయ అణుశక్తి ఏజన్సీ డైరెక్టర్ జనరల్ శ్రీ హాన్స్‌బ్లిక్స్ ప్రశంసించారు.

